నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నియోజకవర్గ వ్యాప్తంగా హరితోత్సవం

నీలగిరి, జూన్ 19 : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం అటవీ శాఖ, పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రకృతి వనంలో హరితోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారంతో రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనం వెల్లి విరుస్తుందన్నారు. బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ఇప్పటికే 7.2 లక్షల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. పట్టణంలో మొత్తం 34 పట్టణ ప్రకృతి వనాలు, రెండు బృహత్ పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో మొత్తం మూడు లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ, అటవీ శాఖ తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు.కార్యక్రమంలో కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి, అటవీ శాఖ అధికారి శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు భవానీగణేశ్, అభిమన్యు శ్రీనివాస్, పూజిత శ్రీనివాస్, పర్వత్ ఫర్జానా ఇబ్రహీం పాల్గొన్నారు.

కనగల్: మొక్క నాటుతున్న ప్రజాప్రతినిధులు,అధికారులు

- ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిల్లో సోమవారం మొక్కలు నాటారు. గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొహిబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ కేఆర్‌కే ప్రసాద రావు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతరావు, సీఐ,ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.
- కనగల్ : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ర్యాలీలు నిర్వహించారు. కనగల్ క్రీడ ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కరీం పాషా, జడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, సర్పంచ్ నర్సింగ్ సునీతా కృష్ణయ్య గౌడ్, ఎంపీడీఓ సోముసుందర్‌రెడ్డి,ఎంఈఓ తరి రాములు, ఏపీఓ నరహరి,ఎంపీటీసీ పాలకూరి సైదులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వంగాల సహదేవ రెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణ ప్రకృతిలో మొక్కకు నీళ్లు పెడుతున్న ఎమ్మెల్యే కంచర్ల

- తిప్పర్తి : తిప్పర్తి, మర్రిగూడెం, రామలింగాలగూడెం గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పాశం రాంరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్‌రెడ్డి, సర్పంచులు రొట్టెల రమేశ్, సతీశ్, ముత్తినేని శ్రీదేవీశ్యాంసుందర్, ఎంపీటీసీ ముత్తినేని అనూష, శ్యాంసుందర్, జాకటి మోష, శ్రీనివాస్ పాల్గొన్నారు. ఇండ్లూరులో ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీలింగారావు పాల్గొని మొక్కలు నాటారు.

ఎంజీయూ డిగ్రీ కళాశాలలో కొత్త కోర్సులు

రామగిరి, జూన్ 19 : మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనుబంధ కళాశాల్లో డిగ్రీలో నూతన కోర్సులు అందుబాటులోకి వచ్చినట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ కంప్యూటర్ ఆనర్స్, బీకాం ఆనర్స్ (4 సంవత్సరాలు), బీబీఏ లాజిస్టిక్స్ కోర్సులు(3 సంవత్సరాలు) అందుబాటులోకి వచ్చాయన్నారు. 2023-24 సంవత్సరం డిగ్రీ అడ్మిషన్లకు నిర్వహిస్తున్న దోస్త్‌లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా గంగమ్మ పండుగ

తిప్పర్తి, జూన్ 19 : యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ పండుగ మండలకేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి జడ్పీటీసీ పాశం రాంరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రొట్టెల రమేశ్, నాయకులు మోష, ఎన్ .శ్రీనివాస్, ఉయ్యాలనాగరాజు, పెద్దగొల్ల సాయిలు, ఎశబోయిన వెంకన్న, ఏశబోయిన శ్రీను, మల్లయ్య, వెంకులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న
మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, కమిషనర్ రమణాచారి

హరితహారంలో నల్లగొండ మున్సిపాలిటీకి అవార్డు

నీలగిరి, జూన్ 19 : నల్లగొండ మున్సిపాల్టీలో నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమానికి ఉత్తమ అవార్డు వచ్చింది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన హరితోత్సవంలోఅటవీశాఖ మంత్రి ఎల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,డిప్యూటీ సీఎం హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ డాక్టర్ కేవీ రమణాచారి ఉత్తమ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటెరు ప్రతాపరెడ్డి, ఐఎఫ్ఎస్ డోబ్రియాల్ గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ తదితరులు ఉన్నారు,

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

రామగిరి, జూన్ 19: నల్లగొండలోని డైట్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ బీఈడీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులకు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ మునాఫ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెథడాలజీలతోపాటు ఆరోగ్య, వ్యాయామ విద్య, దృశ్య కళలు, కళావిద్య, కంప్యూటర్, ఐసీసీలో మొత్తం 11 ఖాళీలున్నట్లు వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులు పూర్తి సమాచారంతో బయోడేటా, జిరాక్స్ సర్టిఫికెట్ల దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

రేపు డీఈఈ సెట్ సర్టిఫికెట్ల పరిశీలన

రామగిరి, జూన్ 19 : 2023-25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి నిర్వహించిన 'డీఈఈసెట్-2023' లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు సర్టిఫికెట్ల పరిశీలన ఈనెల 21న నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ నర్సింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 సాయంత్రం 5 గంటల వరకు డైట్ లో నిర్వహించే పరిశీలనకు వితతద్యార్థులు డీఈఈసెట్ హాల్‌టికెట్, ర్యాంక్ కార్డు, కుల, ఆదాయ సర్టిఫికెట్లు,ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు జిరాక్స్ సెట్ తీసుకుని రావాలని సూచించారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

కనగల్, జూన్ 19 : మండలంలోని దొరెపల్లి ఉన్నత పాఠశాలకు ఎలైట్ సొల్యూషన్స్ సంస్థ సభ్యులు రూ.2లక్షల విలువైన బెంచీలు, ల్యాప్ ట్యాప్, కుర్చీలు, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని యాదయ్యగౌడ్, హెచ్ఎం పెద్ది దామోదర్ ఎలైట్ సంస్థ సభ్యులను సన్మానించారు.

నోట్ బుక్స్ అందిస్తున్న ఎలైట్ సంస్థ సభ్యులు

చక్క 'బడి'న చదువులు

- స్వరాష్ట్రంలో అందుబాటులోకి వచ్చిన కేజీ టు పీజీ ఉచిత విద్య
- కార్పొరేట్ స్థాయిలో గురుకులాలు ఏర్పాటు
- సర్కారు బడి, హాస్టళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన భోజనం
- రాష్ట్ర అవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవం
- హాజరుకానున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

రామగిరి, జూన్ 19 : అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యనందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలు, కళాశాలలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. అయితే ఆయా పాఠశాలల్లో కార్పొరేట్, ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆధునిక టెక్నాలజీతో డిజిటల్ తరగతులు సైతం అందుబాటులోకి తెచ్చింది. అంతేకుండా సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం అందిస్తుండడంతో తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞాతలు తెలుపుతున్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా..

అన్ని వర్గాలకు వారికి కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య నందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ గురుకుల పాఠశాలలు వాటిలో అమలు చేస్తున్న విద్య విధానం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి కోసం వారికి విద్యతోపాటు కరిక్యూలం, కో కరిక్యూలం యాక్టివిటీస్ అందిస్తున్నారు. అలాగే ప్రత్యేక మెనూతో రుచికరమైన ఆహారం అందిస్తూ కార్పొరేట్‌కు ధీటుగా మౌలిక వసతులు కల్పించారు. దాంతో గురుకులాల్లో చేరడానికి విద్యార్థులు క్యూ కడుతున్నారు. మరో వైపు ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని అంశాలల్లో సత్తాచాటుతూ ఎవరెస్టు శిఖరంపై కీర్తిపతాకం ఎగురవేశారు.

సర్వాంగ సుందరంగా ప్రభుత్వ పాఠశాలలు

ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి 'మన ఊరు-మనబడి', మన బస్తీ -మనబడి' పథకాన్ని చేపట్టింది. దాంతో ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించడంతో సర్వాంగ సుందరంగా దర్శనమిస్తున్నాయి. విద్యార్థులకు మిషన్ భగీరథ తాగునీరు, ముత్రశాలలు, మరుగుదొడ్డు బాల,బాలికలు, ఉపాధ్యాయులకు వేర్వేరుగా ఏర్పాటు చేశారు. హైస్కూల్స్‌లో విద్యార్థులకు డైనింగ్(భోజనశాలలు) ఏర్పాటు చేశారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ పథకంతో 15న పాఠశాలలను పున: ప్రారంభించనున్నారు. అలాగే 152 పాఠశాలల్లో ఆధునిక గ్రంథాలయాలను ప్రారంభించనున్నారు.

తిప్పర్తి: మర్రిగూడలో పున: ప్రారంభించిన పాఠశాల

అందుబాటులోకి డిజిటల్ విద్య

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, బాలికలకు శానిటేషన్ కిట్స్‌ను సర్కార్ అందిస్తున్నది. అయితే ఈ ఏడాది 2023-24 నుంచి ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు వర్క్ బుక్స్, హైస్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేస్తున్నది. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా ప్రతి పాఠశాలలో డిజిటల్ విద్యను అందుబాటులోకి తేవడంతోపాటు అందుకు అవసరమైన సామగ్రిని సమకూర్చడంతో నేటి నుంచి వీక్షించనున్నారు. ఇక విద్యార్థులు, ఉపాధ్యాయుల, ఇతర సమాచారాన్ని ఉన్నతస్థాయి అధికారులకు అందించాలని ప్రభుత్వం ట్యాబ్స్ అందిస్తున్నది. నేడు విద్యా దినోత్సవంలో ఎంపిక చేసిన పాఠశాలకు అధికారులు ట్యాబ్స్ అందించనున్నారు.

అందుబాటులోకి వైద్య విద్య...

వైద్య విద్యను అభ్యసించేలా స్వరాష్ట్రంలో వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారు. దాంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నల్లగొండ, సూర్యాపేటలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేశారు. అలాగే ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు సైతం అందుబాటులోకి వచ్చాయి.

మహాత్మా గాంధీ యూనివర్సిటీకి నిధుల వరద

గతంలో యూనివర్సిటీలకు నిధుల మంజూరు లేక పోవడంతో అభివృద్ధి లేక అస్తవ్యస్తంగా ఉండేది. కానీ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రత్యేక నిధులు అందచేస్తుండడంతో అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది.

సాంకేతిక విద్యకు దన్నుగా..

సాంకేతిక విద్యకు నిధులు మంజూరు చేస్తుండడంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలలో మౌలిక వసతులు పెరిగాయి. దాంతో నల్లగొండ, తిరుమలగిరి(సూర్యాపేట జిల్లా), యాదగిరిగుట్టలోని కళాశాలలకు ఎన్‌బీఏ(నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్) గుర్తింపు లభించింది.

నేడు పాఠశాలల్లో విద్యా దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా 1,333 పాఠశాలల్లో మంగళవారం విద్యాదినోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలను పచ్చని తోరణాలతో అలంకరించాలి. విద్యా దినోత్సవం విశిష్టత వివరించేలా ర్యాలీలు నిర్వహించి, బడి బయటి పిల్లలను వంద శాతం బడిలో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు విద్యావ్యవస్థ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, ఇతర అంశాలను తెలిపేలా సమావేశాలు నిర్వహించి వివరించనున్నారు. అలాగే విద్య ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, రంగోలీ ఇతర పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ నిర్వహించనున్న సైన్స్ హ్యాకథాన్ నిర్వహించనున్నారు.

లక్ష్మీ గార్డెన్స్‌లో ..

నల్లగొండలోని లక్ష్మీగార్డెన్స్‌లో విద్యా దినోత్సవం నిర్వహించే విద్యాశాఖ సర్వం సిద్ధం చేసింది. కార్యక్రమానికి మంత్రి జగదీశ్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, కలెక్టర్, ఎస్పీ, డీఈఓ, ప్రజాప్రతి నిధులు హాజరుకానున్నారు.

సర్కార్ బడిలో చేరేందుకు ఆసక్తి

ప్రభుత్వం పేద విద్యార్థులకు కార్పొరేట్, ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను సర్వంగా సుందరంగా తీర్చిదిద్దింది. ఆంగ్ల మాధ్యం, వసతుల కల్పనతో సర్కార్ బడిలో తమ పిల్లలను చేర్పించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు.

-అండెం శ్రీనివాస్‌గౌడ్, గెజిటెడ్ హెచ్ఎం, జడ్పీహెచ్ఎస్ మర్రిగూడ-నల్లగొండ (మం)

ప్రైవేటుకు దీటుగా విద్యనందిస్తున్నాం

ఉమ్మడి రాష్ట్రంలో అస్తవ్యస్తంగా ఉన్న విద్యా వ్యవస్థ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ ఆలోచనలతో సమూలమైన మార్పులు వచ్చాయి. ఉపాధ్యాయులకు సైతం విద్య నైపుణ్య అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వృత్తి నైపుణ్యాలు కల్పిస్తున్నది. మేం కూడా ప్రైవేటుకు ధీటు విద్యను అందిస్తున్నాం.

- తరాల పరమేశ్‌యాదవ్, ఉపాధ్యాయులు, ఎంపీపీఎస్- కత్తాల్‌గూడ- నల్లగొండ.